110

91/

విషయము నంబరు :- ...

ఆంధ్రప్రదేశ్ నగరాభివృద్ధి సంస్థల నేల పరిమాణము నిబంధనలు 1989 ప్రకారము నేల పరిమాణపు విలువలు పెంచుటకు ఆమోదము కొరకు.

------

ఎజెండా నోటు :-

----------

ప్రభుత్వమువారి ఉత్తర్వు ఎమ్.ఎస్.నం.584, ఎమ్.ఎ.తే 28-7-87 లో విశాఖపట్నం, విజయవాడ, నగరాభివృద్ధి సంస్థల మరియు నగరపాలక సంస్థల మరియు రెండు లక్షల జనసంఖ్యకు తక్కువ కాని మునిసిపాలిటీ పట్టణములలో ఎఫ్.ఎస్.ఐ / ఎఫ్.ఎ.ఆర్ మరియు ప్లాటు కవరేజి విలువల గురించి కొన్ని మార్గదర్శక సూత్రములును యిచ్చినారు.

విశాఖపట్నం వంటి త్వరితగతిని అభివృద్ధి చెందుచున్న నగరములలోను మరియు పట్టణ ప్రాంతములలో పెరుగుచున్న జనసంఖ్య ను బట్టి ప్రభుత్వమువారు సదరు విషయములు జాగ్రత్తగా పరిశీలించి, ఎఫ్.ఎస్.ఐ/ ఎఫ్.ఎ.ఆర్.లు నివాస కట్టడములకు 1:1.5 నుండి 1:2.0 వరకు మరియు వ్యాపార కట్టడములకు 1:1.5 నుండి 1:2.5 వరకు పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వు నం.234, ఎమ్.ఎ.తే 6-5-89 దీ లో ఉత్తర్వులు యిచ్చినారు. మరియు సదరు ఉత్తర్వులో ప్రాంతీయ నిబంధనలలోను, అందుకు సంబంధించిన నిబంధనలలో అభివృద్ధి పనులకు ఎక్కువ ఖర్చు చేయుటకు అవసరమగు మార్పులు చేయవలసినదిగా సూచించినారు. ఎఫ్.ఎ.ఆర్. మరియు గరిష్ఠ ప్లాటు కవరేజి విశాఖనగరాభివృద్ధి సంస్థలో నిర్మాణ స్థలమునకు ఖాళీ స్థలమునకు చ.మీ.కు విధించిన సుంకము వివరముతో ఒక పట్టిక తయారు చేసి యీ కార్యాలయము రి.క.నం.537/76, హెచ్-2, తే 16-8-89 దీ లో ప్రభుత్వము వారికి పంపించడ మైనది. సదరు కాపీ దీనియొక్క అనుబంధములతో జతపరుచడ మైనది.

నగరాభివృద్ధి సంస్థలకు, నగరపాలక సంస్థలలోను, మునిసిపాలిటీలలోను, వాటా ఉన్న ప్రత్యేక రుసుము కూడా 1:1 పరిమాణములో ఉండేటట్లుగా సూచించబడినది.

పై కారణములవలన సదరు విషయము ఆమోదించుటకొరకు నగరాభివృద్ధి సంస్థ ముందుంచడ మైనది.

----

44. 110 Approved. [signature] 31/8/89